

పారిశుధ్య పనులు చేపడుతున్న సిబ్బంది

## పారిశుధ్య పనులు

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 6: మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా సమీపంలో మంగళవారం అధికారులు పారిశుధ్య పనులు చేపట్టారు. రహదారి పక్కన మురుగునీరు, పేరుకపోయిన చెత్తతో దుర్వాసన వెదజల్లుతున్నదనే కథనాన్ని మంగళవారం నమస్తే తెలంగాణ ప్రచురించింది. దీనికి స్పందించిన ఎంపీడీవో రమేశ్ పారిశుధ్య పనులు చేయించారు. దగ్గరుండి రెండు ట్రాక్టర్ల మొరం వేయించి పరిశుభ్రం చేయించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీవో గంగాసింగ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ట్రైనర్ సునీత

కౌటాల, ఫిబ్రవరి 6: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కాగజ్‌నగర్ నాస్కం ఫౌండేషన్ జనరల్ ట్రైనర్ సునీత అన్నారు. మండలంలోని ముత్తంపేట జడ్పీఎస్ఎస్‌లో విద్యార్థులకు మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ మోసాలు జరిగే తీరును వివరించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జడ్పీఎస్ఎస్ హెచ్ఎం గావుడే హన్మంతు, సీఆర్పీ ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు కరాటే క్లాసులు



కరాటే తరగతులకు హాజరవుతున్న విద్యార్థినులు

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 6: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ఆత్మ రక్షణ కోసం కరాటే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ తరగతులతో విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని తెలిపారు.

# స్పష్టమైన జాబితా రూపొందించాలి

### కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 : ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా రూపకల్పనలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పని చేసి స్పష్టమైన జాబితా రూపొందించాలన్నారు. ఎస్ఎస్ఆర్ 2024లో కొత్త ఓటరు నమోదు కోసం జిల్లాలోని 2 నియోజకవర్గాల నుంచి 9,238 దరఖాస్తులు రాగా, 8,829 దరఖాస్తులను అర్హులుగా గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు. ఓటరు జాబితా నుంచి తొలగింపు కోసం ఫారం 7 ద్వారా 7,551 దరఖాస్తులు రాగా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు 7,424 దరఖాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేసి తొలగింపునకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. 123 దరఖాస్తులను తిరస్కరించినట్లు తెలిపారు. పేర్లు, చిరునామా సవరణల కోసం 4,496 దరఖాస్తులు రాగా 4,279 దరఖాస్తులను పరిష్కరించి, 217 తిరస్కరించినట్లు చెప్పారు. ఓటర్ల సౌకర్యార్థం సహాయక పోలింగ్ కేంద్రాలతో కలిపి జిల్లా వ్యాప్తంగా 676 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించే విధంగా అందరూ సమష్టిగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే సహదేవ్ రావు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

### గర్భిణుల వివరాలు నమోదు చేయాలి: అదనపు కలెక్టర్

గర్భిణుల వివరాలను నమోదు చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్యారోగ్యశాఖ అధికారి తుకారాంతో కలిసి వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసవాలు తప్పకుండా దవాఖాల్లో జరిగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, గర్భిణుల వివరాలను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ దవాఖానలో నమోదు చేయాలని ఆదేశించచారు. ఇందుకు క్షేత్రస్థాయిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా వారి పరిధిలోని గర్భిణుల వివరాలను సేకరించి రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రతి నెల క్రమం తప్పకుండా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, రక్తహీనతతో బాధపడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి పోషకాహారం అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా నమోదైన గర్భిణుల వివరాలను పరిశీలించారు. వైద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమ్మె నోటీసు అందజేస్తున్న ఏఐటీయూసీ జిల్లా నాయకుడు

# సమ్మెను జయప్రదం చేయాలి

దహెగాం, ఫిబ్రవరి 6: కార్మికులు, కర్షకులపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు ఈ నెల 16న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదన్నారు. ఆ విధానాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలతో కలిసి సమ్మె చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 11న కాగజ్‌నగర్ పట్టణంలో సీఐటీయూ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. అధ్యక్షుడు రమేశ్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమాచారి, మండల కో కన్వీనర్ వజ్రమ్మ, జయప్రద, శోభ, సమత, పాల్గొన్నారు.

కౌటాల, జనవరి 6: ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మండలంలోని ఆశ కార్యకర్తలు పాల్గొంటున్నట్లు తెలుపుతు మంగళవారం హెల్త్ సూపర్‌వైజర్ పులి రేణుకకు ఆశ కార్యకర్తలు సమ్మె నోటీసును అందించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. సీఐటీయూ మండల నాయకుడు మోర్లె నగేశ్ మాట్లాడుతూ కార్మిక, కర్షకుల కోసం సీఐటీయూ తరపున ఎళ్లవేళలా పోరాటం చేస్తామన్నారు. ఆశ కార్యకర్తలు పెంటక్క, అర్చన, లక్ష్మి, మమత, సేవంత, నిరోష, ఉన్నారు.

రెబ్బెన, ఫిబ్రవరి 6: 45వ ఐఎల్‌సీ సిఫార్సు ప్రకారం ఆశ కార్యకర్తలను కార్మికులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. రెబ్బెన మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందించిన అనంతరం మాట్లాడారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రమ, సుకన్య, అనిత, స్వప్న, సుజాత, సునీత, లలిత, తదితరులున్నారు.

# ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

దహెగాం, ఫిబ్రవరి 6: మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సఖి ప్రతినిధి సత్యసెల్ల అన్నారు. మహిళల రక్షణ, తీసుకోవాల్సిన చర్యలపై మండలంలోని గిరివెల్లి, ఖర్జీ, రాంపూర్, మొట్లగూడ పంచాయతీల్లో అవగాహన కల్పించారు. మహిళలకు ఈ కేంద్రం ద్వారా అన్ని విధాలుగా అండగా నిలుస్తామని చెప్పారు. బాలికలు, మహిళలు ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవడంతో పాటు 181 నంబర్‌కు కాల్ చేసి పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు పవిత్ర, రఘు, తదితరులు పాల్గొన్నారు.



గిరివెల్లిలో మహిళలతో కలిసి సఖి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

# ఎంపీడీవో కు శుభాకాంక్షలు

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 6: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొత్త ఎంపీడీవోగా రమేశ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కాగా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవోను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎంపీవో గంగాసింగ్, మండల కో ఆప్షన్ సాజిద్, ఎంపీటీసీ రాజన్న, మాజీ సర్పంచులు జాజిమొగ్గ శ్రీనివాస్, సంజీవ్, రాజన్న, సుధాకర్, ఉప సర్పంచ్ ప్రభాకర్, నాయకులు శ్రీనివాస్, బండు, ఇలియాస్ పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All
CHANGE OF NAME
★I, SARDAR KHAN, S/o. Alam Khan (Old), R/o. 24-135, Ashok Road, Mancherial-504 208, TS. Changed My Name as MOHAMMED SARDAR KHAN, S/o. Mohammed Alam Khan (New).
NT-311077
★I, KOMARI CHANDRAKALAVATHI (Old), R/o. 6-12, Market Road, Mancherial-504 208, TS. Changed My Name as KOMARI CHANDRAKALA (New), W/o. Komari Sridharbabu.
NT-311077
★I, LALOLLA RANJEETHA, W/o. Lalolla Bhasker Reddy, R/o. 5-2, Kadthal, Nirmal, TS, have Changed My Name as LOKA RANJITHA.
NT-311076
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# ఎమ్మెల్యే కోవ లక్ష్మి పుట్టిన రోజు వేడుకలు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6: ఎమ్మెల్యే కోవలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం తన నివాసంలో సందడి నెలకొంది. అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, సంఘాల ప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్‌హైమద్, తుడుం దెబ్బ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బుర్స పోచ్చయ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మేరు సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. నాయకులు గుండా వెంకన్న, గోపాల్ నాయక్, శంకర్, సత్యనారాయణ, అశోక్, కార్తీక్ పాల్గొన్నారు.

రెబ్బెన, ఫిబ్రవరి 6: రెబ్బెన మండల కేంద్రంలో మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన బేకరి నిర్వాహకుడు మల్లేశ్ 50 కిలోల కేక్ తయారు చేసి అభిమానం చాటుకొగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కేక్ కట్ చేయగా స్థానిక నాయకులు పుష్పగుచ్చాలు అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, కో ఆప్షన్ మెంబర్ జౌరొద్దీన్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్, ఎంపీటీసీలు పెసరి మధునయ్య, సంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు చెన్న సోమశేఖర్, పోటు సుమలత, బొమ్మినేని అహల్యాదేవి, బీఆర్ఎస్ మహిళ మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ పర్లపల్లి వనజ, మాజీ వైస్ చైర్‌పర్సన్ కుందారపు శంకరమ్మ, నాయకులు బొమ్మినేని శ్రీధర్, మడ్డి శ్రీనివాస్ గౌడ్, పల్లె రాజేశ్వర్‌రావు, దుర్గం రాజేశ్, దుర్గం భరద్వాజ్, కార్నాథం వెంకటేశ్, తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, జుమ్మిడి అనందరావు, అజయ్‌జైస్వాల్, సురేశ్‌జైస్వాల్, వినోద్‌జైస్వాల్, అన్నపూర్ణ మురళీగౌడ్, అన్నపూర్ణ శాంతీగౌడ్, మన్యం పద్మ, గోగర్ల ప్రవీణ్, రాపర్తి అశోక్, వడై పోచం, తదితరులున్నారు.



రెబ్బెన: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి



కెరమెరిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఆసిఫాబాద్: ఎమ్మెల్యే కోవ లక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతున్న అరిగెల నాగేశ్వర్‌రావు

కెరమెరి, ఫిబ్రవరి 6: మండల కేంద్రంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పుట్టిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ దుర్పతాబాయి, వైస్ ఎంపీపీ అబుల్ కలాం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ మొహర్లే శంకర్, ఎంపీటీసీ ఇఫ్తేకర్, మాజీ సర్పంచులు కుంరం నాణేశ్వర్, తొడసం జగన్నాథ్, బీఆర్ఎస్ నాయకులు షేక్ యునుస్, గోగర్ల రాజయ్య, ఎల్ బాలాజీ, పెందోర్ శ్రీనివాస్, ఎండీ సిరాజ్, షేక్ మున్ను, సిడాం భీంరావు, టీ భీంరావు ఉన్నారు.

# జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు



ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6: జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు జాతీయ స్థాయి యోగా పోటీల్లో పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. బెల్లంపల్లిలో ఇండియన్ యోగా స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జూనియర్ విభాగంలో సాయి ప్రణిత, బీ దీపిక ప్రథమ స్థానంలో, హారిక ద్వితీయ స్థానంలో, సంహిత తృతీయ స్థానంలో నిలవగా సీనియర్ విభాగంలో బీ వర్షణి, జే.అంజలి, డీ విద్య, ప్రతిభా బిశ్వాస్ ప్రథమ బహుమతి సాధించారు.

### సోషల్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ

ఆసిఫాబాద్‌లో శనివారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ ఆంగ్ల మాధ్యమ విభాగంలో పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు కే.జశ్వంత్ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించగా ఎస్.వేదాక్షర ద్వితీయ బహుమతి, ఎం.మనస్విని తృతీయ బహుమతి సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శంకర్, సంపత్, సైపుల్లా ఖాన్, కే.శోభ, పీఈటీ బీ తిరుపతి, అభినందించారు.

# జాతరపై సర్వ హక్కులు మావే

తిర్యాణి, ఫిబ్రవరి 6: మండలంలోని చిన్న అరటిపల్లి స్టేజీ వద్ద ఈనెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న సమ్మక్క, సారలమ్మ జాతర ఉత్సవాల నిర్వహణకు సర్వ హక్కులు మావేనని జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షుడు గేడాం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుండం రారాజు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిన్న అరటిపల్లి స్టేజీ సాత్‌బీట్ ఎస్‌సీఎం 313/1 అటవీ ప్రాంతం వద్ద నిర్వహించనున్న శ్రీ సమ్మక్క సారక్క జాతర కోసం తెలంగాణ సొసైటీ రిజిస్ట్రేషన్ యాక్ట్ 2001 ప్రకారం స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ఈ సమ్మక్క, సారలమ్మ గద్దెల సమీప అటవీ ప్రాంతంలోని చిన్న అరటిపల్లి, లింగిగూడ, పెద్ద అరటిపల్లి, సమ్మక్క కాలనీ, సామగూడ, నాగుగూడ గ్రామాల ప్రజల సమక్షంలో జాతర నిర్వహణ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కానీ కొంత మంది నిజనిజాలు తెలుసుకోకుండా అటవీ ప్రాంతం అనేది గ్రామ పంచాయతీ పరిధిలోకి రాదని, జీపీ యాక్ట్ 2018 సెక్షన్ 3 (01) చట్టం వేరన్నారు. కన్నేపల్లి జీపీ పరిధిలో ఉందని జాతర నిర్వహణ జీపీ పరిధిలోకి వస్తుందని దాన్ని నిర్వహించే హక్కు మాకే ఉందని కొందరు భావించి తప్పుడు కమిటీలను వేసుకొని, జాతర నిర్వహణ తేదీలు, దుకాణ టెండర్ స్వీకరణ తేదీలను ప్రకటించడం సరైంది కాదన్నారు. చట్ట ప్రకారం ఏర్పాటు చేసుకున్న కమిటీనే సంప్రదించాలని వారు ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో జాతర నిర్వహణ కమిటీ ఉపాధ్యక్షుడు మార్నేని తిరుపతి, జుగునాక జంగు, ఏదుల మహేశ్, పోచమల్లు, కోశాధికారి ఏదుల తిరుపతి, సంయుక్త కార్యదర్శులు బద్దే మహేందర్, బద్దె వెంకటేశ్, మంగ రాజు, దాసరి శ్రీకాంత్, ప్రవీణ్, జుగునాక రాజు , తదితరులు పాల్గొన్నారు.



ఈజ్‌గాం శివమల్లన్న ఆలయ ఆవరణలో బహిరంగ వేలం

## జాతర వేలం ఆదాయం రూ. 19,08,000

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 6: మండలంలోని ఈజ్‌గాం శివమల్లన్న దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే జాతర బహిరంగ వేలం మంగళవారం ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించారు. గంగాపూర్ శ్రీబాలాజీ వేంకటేశ్వర దేవస్థానం అధికారి జీ బాపురెడ్డి వేలం పర్యవేక్షణ అధికారిగా నిర్వహించారు. ఈ బహిరంగ వేలంలో 24 మంది సభ్యులు పాల్గొన్నారు. టెంకాయ విక్రయానికి రూ. 2,36,000, ప్రసాదానికి రూ. 2,03,000, తై బజార్ నిర్వహణకు రూ. 12,21,000, పాలు, పత్రి రూ. 91,000, కొబ్బరి ముక్కలు రూ. 18,000, వాహనాల పార్కింగ్ నిర్వహణకు రూ. 1,39,000 మొత్తంగా రూ. 19,08,000 వచ్చినట్లు ఈవో గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా తెలిపారు. గతేడాది కంటే రూ.9,06,000 ఆదాయం ఎక్కువ వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

# సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి

తిర్యాణి,ఫిబ్రవరి 6: నేటి యువత సన్మార్గంలో పయనించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు, ఎస్ఐ రమేశ్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం సెకండియర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్ఐ రమేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకున్నప్పుడే సమాజంలో నిలదొక్కుకోగలుగుతామన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాని సూచించారు. యువత ఘర్షణలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం మడావి శేకు, అంజయ్య, అధ్యాపకులు అనిల్ రెడ్డి, అంజయ్య, సత్యగణపతిరావు, హన్మంత్, రవి, సంజీవ్, సుందర్‌లాల్,శంకరయ్య, ప్రియాంక, స్వాతి, సంగీత, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను కలిసిన ఎమ్మెల్యే



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 6: కేంద్ర ఓడ రేవులు, షిప్పింగ్ ఆయూష్ మంత్రి సర్బానంద సోనోవాల్, క్రీడాశాఖ మంత్రి అనురాజ్ సింగ్ ఠాకూర్, నౌకాయాన, ఓడ రేవులు శాఖ సహాయ మంత్రి శంతను ఠాకూర్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లను సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. సిర్పూర్ నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఒక మినీ స్టేడియం, కాగజ్‌నగర్ పట్టణంలో మరో స్టేడియం నిర్మాణానికి కేంద్ర నిధులు సమకూర్చాలని క్రీడా శాఖమంత్రిని, సిర్పూర్ నియోజకవర్గంలో బెంగాళీలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి శంతను ఠాకూర్‌కు వివరించారు. నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయూష్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వైద్యులను నియమించాలని కోరారు. అదే విధంగా పలు సమస్యలు మిగతా మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. నియోకజవర్గ అభివృదికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని మంత్రులను కోరారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 6 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళ వారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంగ చక్రపాణి ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీకాంత్ సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించారు. మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

## యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శారద,సిబ్బంది

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. నలుగురు విద్యార్థులు బంగారు పతకం సాధించగా, ఇద్దరు వెండి పతకం సాధించినట్లు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శారద, సిబ్బంది, యోగా శిక్షకురాలు ఈశ్వరి అభినందించారు.

## వీగిన అవిశ్వాసం

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 6: క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ అర్రం విద్యాసాగర్‌రెడ్డిపై కౌన్సిల్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని ఆర్డీవో వాడాల రాములు మంగళవారం ప్రకటించారు. అవిశ్వాసంపై తీర్మానంపై రెండు సార్లు సమావేశం నిర్వహించినప్పటికీ 22 మందిలో 13 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. నిబంధనల ప్రకారం మరో ఇద్దరు తక్కువగా ఉండడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ఆర్డీవో వాడాల రాములు ప్రకటించారు.

## పాత బకాయిలు చెల్లించాలి

లింగాపూర్, ఫిబ్రవరి 6: మండలంలో పేరుకు పోయిన విద్యుత్ పాత బకాయిలను వినియోగదారులు వెంటనే చెల్లించి సంస్థకు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ సల్లా ఆదర్శ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ బిల్లుల సేకరణ కోసం తమ సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించడంతో పాటు అధిక వడ్డీ నుంచి విముక్తి పొందాలని సూచించారు. సకాలంలో చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.

## చేలల్లోనే తెల్ల బంగారం



ఏరకుండా మిగిలిన పత్తి

రెబ్బెన, ఫిబ్రవరి 6: సీజన్ ముగిసినా తెల్ల బంగారం చేలల్లోనే దర్శనమిస్తున్నది. మండలంలోని గంగాపూర్ గ్రామ శివారులోని పలువురి చేలలో పత్తి ఉండిపోయింది. సీజన్ ముగిసి చాలా రోజులు అవుతున్నప్పటికీ కూలీలు దొరకడం లేదు. కుటుంబ సభ్యులంతా రోజూ కొంత ఏరినప్పటికీ పూర్తి కావడం లేదు. దీంతో చేలల్లోనే మిగిలిపోయింది. కూలీలు దొరికితే పత్తి ఏరుతామని రైతులు పేర్కొంటున్నారు.